
సంపుటి 24 సంచిక 104 మార్చి 2018

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన**

**మా చిరునామా- vahini@sydneytelug.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

## విషయ సూచిక


సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........ 2

సెక్రెటరీ రిపోర్ట్ – సతీష్ వరదరాజ........ 3


## శీర్షికలు


ఆధ్యాత్మికం – త్యాగరాజు ఆత్రేయపురపు........ 6

ఉగాది ప్రాముఖ్యత - పి.వి.ఎల్.కె. ప్రసాద్........ 9

పంచాగం – నేతి **శివరామ**కృష్ణ........ 12

**ఉగాది కవిత** – సారధి మోటమఱ్ఱి........ 13

**శ్రీరామ శరణం – పెయ్యేటి రంగారావు**........ 14

**నాకు పెళ్ళికి వెళ్ళాలనుంది – పెయ్యేటి రంగారావు**........ 15

**ఉగాది షడ్రుచులు - సంధ్య గొల్లమూడి**........ 16

**పుష్పదరహాసం - కట్టుపల్లి ప్రసాద్**........ 17

**ట్యూబ్ లైట్ కథ - శ్రీదేవి పెయ్యేటి**........ 18

**పురందరదాసు ఆరాధన ఉత్సవాలు - గిరిధర్ తిరుమల**........ 23

**ఎదురుచూపులు - విజయ గొల్లపూడి**........ 25

**పిల్లలు-టెక్నాలజి - రాజ్యలక్ష్మి.బి**........ 26

క్యాలెండర్........ 27

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

వాహిని పాఠకులకు, తెలుగువారందరికీ ఉగాది శ్రీవిళంబి నూతనసంవత్సర శుభాకాంక్షలు. వాహిని ఈ మార్చి నెలనుంచి ప్రతి నెల మీ ముంగిట అంతర్జాలంలో సిద్ధంగా ఉంటుంది. ఔత్సాహికులైన రచయితలు, సాహిత్యపు అభిలాషకులు మీ రచనలను ప్రతి నెల 15వ తేదీ లోగా పంపమని మనవి. మనకి మార్చి నెలలో ఉగాది 18వ తేదీ న కాగా, శ్రీరామనవమి 25వ తేదీన గమనించగలరు. ఈ సందర్భంగా బాపుగారి శ్రీరామపట్టాభిషేకం వాహిని ముఖచిత్రంగా అందిస్తున్నాము.

ఏప్రిల్ 7వ తేదీ మన సిడ్నీ తెలుగు అసోసియేషన్, ఉగాది సంబరాలకు సినీ 'లెజెండ్' బాలకృష్ణగారు, సంగీత, సాహిత్య నవావధాని మీగడ రామలింగస్వామిగారు, శ్రీమతి సీతాప్రసాద్ బృంద కూచిపూడి నృత్యప్రదర్శన, గాయకులు సింహ, మరియు యామిని, మరో ప్రత్యేకత tv9 బృందం, ఇంకా స్థానిక కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు మనతెలుగువారందర్నీ అలరించడానికి సన్నద్ధం అవుతున్నారు. మీడైరీ లో ఈతేదిని నోట్ చేసుకుని కార్యక్రమాలకు హాజరవ్వండి.

ఉగాది సందర్భంగా తెలుగునాట కవి సమ్మేళనం నిర్వహించి, కవులను గౌరవించటం మన ఆనవాయితి కదా! ఈ వాహిని సంచికలో కవితలు, పద్యాలు అందిస్తున్నాము. మన తెలుగువారికి పద్యం ఛందోబద్ధంగా పద్యాలు రాయటం నేర్చుకోవాలనుకునే ఆసక్తి ఉంటే త్వరలోనే ఒక శీర్షిక వాహిని లో ప్రారంభించాలని యోజన చేస్తున్నాము. మీ స్పందన తెలియచేయండి.

పంచాంగం పై అవగాహన కలిగిస్తూ మనం ఉంటున్న ప్రదేశంలో ఎలా చూడాలో శ్రీ సేతిరామకృష్ణగారు తెలియచేస్తున్నారు.

మన తెలుగువారికి పువ్వు కోయాలంటే దుఃఖం వస్తుంది ఘంటసాల వారు ఆలపించిన, కరుణశ్రీ గారు రచించిన పుష్పవిలాపం వింటూ ఉంటే. బెంగ పడవలదు మేము పూచేది మీకోసమే, మమ్మల్ని నేలపాలు చేయవద్దు అంటూ పూవుల చేత నవ్వులను విరబూయించారు 'పుష్పదరహాసం' లో శ్రీ కట్టుపల్లి ప్రసాద్ గారు.

నేను అందిస్తున్న నా ఈ మొదటి ప్రయత్నం ఈ నూతన సంవత్సరంలో మీలో మంచి ఆలోచనలు, ఉత్సాహం కలిగించాలని..., మీనుంచి సూచనలు, సలహాలు, సహకారం కోరుకుంటూ.....

మీ శ్రేయోభిలాషి
విజయమాధవి గొల్లపూడి
0438293687
vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: గోపాల్ గట్టిగంటి
0433 333 585


సెక్రెటరీ: సతీష్ వరదరాజు
0408 469 758


ట్రేసరర్: శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666


కమిటీ మెంబర్: మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: కేశవ ప్రతి
0433 176 082


## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 283 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ - 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నెలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు



ఆడిటర్
మధు వెన్నెలకంటి

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

❖❖❖❖❖

Dear respected STA members,

Welcome to the January and February edition of the Secretary's Report.

The English New Year just welcomed all of us and the long holiday break is almost finished with most of us now busy with our day to day jobs. The new academic year also started for Schools, TAFEs and universities. This makes our children also busy with their studies, sports and games. February makes most of us come out of our holiday mood and back into our normal busy life. Our Telugu New Year Ugadi is also around the corner. Ugadi means a lot for our Telugu Community, Ugadi pachadi, panchanga sravanam, new clothes, gatherings, celebrations and etc. We wish you all a happy, safe, peaceful, healthy and prosperous Telugu Samvatsaradi – Ugadi.

**NEW 6TH TELUGU BADI AT QUAKERS HILL**

We are proud to announce that we have now opened another new Telugu Badi on 04/03/2018 at Hambledon Public School, 35 Bali Drive, Quakers Hill, NSW, 2763. On the first day, 12 students got enrolled. There are many young families who live around this area making it a good opportunity for young kids to utilise this facility and learn our mother language and culture. Many parents, grandparents, other Telugu Badi teachers, Telugu Badi convenor Mallik garu, STA EC members and community members attended this opening day.

STA EC expressed many thanks to Telugu Badi convenor Mallik garu, Telugu Badi Sub-committee members and new teacher Shanthi Kamana for their hard work and commitment in starting this school. We all wish for this school to grow with many kids and provide an opportunity to our young kids to learn the Telugu Language.

**APPOINTMENTS**

We are happy to announce that Smt. Vijaya Madhavi Gollapudi garu has kindly taken up the role of Vahini Convenor effective from 23/02/2018. She is doing her best to publish our Vahini on monthly basis. EC expresses thanks to Vijaya garu for accepting this challenging role. We request for all of our community to participate in Vahini by contributing your articles.

STA EC also expresses many thanks to outgoing Vahini Convenor Smt. Priya Juluru garu for her excellent services to Vahini and our Telugu Community.

**2018 UGADI CELEBRATIONS**

As most of you are already aware, the executive committee has started preparations for our milestone 25th Ugadi celebrations. This year, Ugadi celebrations event will be held on **7th April 2018** at **90 Memorial Ave, Whitlam Leisure Centre, Liverpool, NSW**. This is an about 8+ hour long event, starting at **2pm** and finishing around at **10:30pm**. Please kindly mark your calendars for this exciting and memorable event. The venue has a seating capacity of 2500 to 3000 and has plenty of parking.

**Overseas Artists**

The Executive Committee has now finalised the overseas artists and are happy to share with you all that the VISA's, air tickets and accommodation arrangements are now all completed. Our overseas guests are Sri Nanadamuri Balakrishna garu, Sri Dr. Rajendra Prasad garu, Sri Meegada Ramalingeswara Swamy garu, Smt .Jhansi garu (Anchor), Kum. Archana garu (Actress / dancer), Smt. Sita Prasad garu and her team of 8 (Kuchipudi fusion dancers) Singers, Simha Bhagavatula and Satya Yamini.

**Local Talent**

Without local talent, our event is incomplete. Many talented local artists are participating in this event. We have conducted rehearsals / trials on 04/03/2018. We have witnessed amazing talent and our judges have provided positive feedback and are waiting for their mesmerising display of talent.

**VOLUNTEERS**

Volunteers are the backbone of any successful event. We are looking for many volunteers to participate in the lead up to the event and on the event day and after. We request that any interested members to contact EC members for more details and registration.

**2018 UGADI TICKETS**

I'm requesting all of you to purchase tickets in advance. Tickets are available from any EC member and you can also purchase tickets online through our web site, www.sydneytelugu.org.

Ticket details are as below

- STA Life member – Free
- STA Life member family – $30 {One life member, One Adult and 2 Children (age 5Y to 12Y)}
- Adult - $20 ( Age over 12Y )
- Child - $10 (5Y to 12Y)
- Non-Life member family - $50 ( 2A+2C)
- VIP - $100
- VVIP - $200
- Any Participant Children – Free ( Should be 12Y or Younger)

**Upcoming Activities:**

Ugadi

Date: 07/04/2018

Time: 2:00-10:30pm

Venue: 90, Memorial Ave, Whitlam Leisure Centre, Liver Pool, NSW

**New Life Members Jan / Feb 2018**

| TITLE | FIRST_NAME | *LAST_NAME* |
|---|---|---|
| Mrs | Susheela | Ayulasomayajula |
| Mrs | Srilaksmi | Chennapragada |
| Mrs | Vijaya Madhavi | Gollapudi |
| Mr | Gopi | Samudrala |
| Mrs | Radha | Samudrala |
| Master | Nibhas | Samudrala |
| Mr | Hari Babu | Kolluri |

**CONDOLENCES**

We are very regretful to inform all of you that one of our long serving life member Smt. Vimala Devi Veeramachineni garu passed away on 14th Feb 2018, on holy day of Maha Sivarathri. We convey our heartfelt condolences to her family.

Smt Vimala Devi and her husband late Lakshiminarayana garu are one of the early Telugu migrant families who came to Sydney in 1974 and have been actively associated with the Telugu Community. Smt Vimal Devi garu is a friendly and helpful person. Late Laksminarayana garu also helped to run the Telugu Badi in Summer Hill.

Best Regards,

Sateesh Babu Varada Raju

Secretary, Sydney Telugu Association


**ఆధ్యాత్మికం** త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్

ఓమ్ సాయి శ్రీసాయి జయజయ సాయి

సాయి బంధువులకు బాబావారి శుభాశీస్సులు

శ్రీ సాయి పదానంద రాధాకృష్ణస్వామీజీ గారు భక్తులనుద్దేశించి చేసిన ప్రసంగాలలోని విషయాలను "Swamiji talks to Devotees" పుస్తకంలోని విషయాలను తెలుగులో అనువదించి అందిస్తున్నాను. SrI Sai Spiritual Centre, T.Nagar, Bangalore వారు ముద్రించారు. ఈ పుస్తకానికి సంపాదకులు, ప్రొఫెసర్ పి.ఎస్.నారాయణ రావు, శ్రీ బి.కె. రఘు ప్రసాద్ గార్లు. సాయిలీల.ఆర్గ్ నుండి గ్రహింపబడినది.

తెలుగు అనువాదమ్ : ఆత్రేయపురపు త్యాగరాజు



15.06.1971: స్వామీజీ – "మనము యిక్కడికి భగవంతుని గురించి మాట్లాడుకోవటానికి మాత్రమే వచ్చాము. అటువంటప్పుడు మనం ఇతరులలోని దోషాలను ఎపుడూ గమనించరాదు. బీదవారికి, ధనికులకి మధ్య భేదాలను చూడరాదు. మంచి, చెడు, సత్ప్రవర్తన, దుష్ప్రవర్తన వీటిలోని తారతమ్యాలను కూడా గమనించరాదు. భగవంతుడు అటువంటి వ్యత్యాసాలను చూడడు. భగవంతుడు 'సమత్వభావన' కలిగి ఉంటాడు. అనగా ఆయన దృష్టిలో అందరూ సమానమే.

ఎవరయినా ఇతరులలో అటువంటి వివక్షతను గమనించినట్లయితే బాబా చెప్పిన తమో, రజ, సత్వ గుణాలకన్నా యింకా క్రింది స్థాయిలోనే ఉంటాడు. ఈ మూడు గుణాలను అధిగమించి ముందుకు సాగాలి. 1922 వ.సంవత్సరంలో నేను తిరువణ్ణామలై వెళ్ళినపుడు శేషాద్రిస్వామి గారిని కలుసుకున్నాను.

నేను ఆయన వద్దకు వెళ్లగానే ఆయన మూడు రాళ్ళను ప్రక్కకు పెట్టి 'వీటిని వండి తిను' అన్నారు. ఆ తరువాత నేను శ్రీరమణ మహర్షి గారితో ఈ విషయం గురించి చెప్పాను. అపుడాయన శేషాద్రిగారు చేసిన చర్యకు అర్థాన్ని యిలా వివరించారు. "తమ, రజ, సత్వ ఈ మూడు గుణాలకి అతీతంగా ఉండాలి నువ్వు అని ఆయన నీకు ప్రబోధించారు" . బాబా

కూడా ఇదే సందేశాన్నిచ్చారని (మూడు గుణాలను అధిగమించాలని) శ్రీ నరసింహస్వామిగారు నాకు వివరించారు. కాని నరసింహస్వామిగారి అభిప్రాయం ప్రకారం మూడు లోకాలనగా భూ, భువః, సువః. సాధారణ మానవులయొక్క ఆలోచనలు అతని కడుపు చుట్టూ కేంద్రీకృతమయి ఉంటాయి. అది భూలోకం – అనగా భూమి. కాని మానవుడు దానికన్నా అత్యున్నత స్థానమయిన భువర్ లోకాన్ని చేరుకోవడానికి శ్రమించాలి. అదే హృదయ స్థానం. (ఆధ్యాత్మిక హృదయం). చివరికి సువర్ లోకాన్ని చేరడానికి ప్రయత్నించాలి. సువర్ లోకమనగా రెండు నేత్రాలమధ్యనున్న స్థానం. ఈ అభివృద్ధిని సాధించాలంటే ఒక గురువుయొక్క సహాయం అవసరం. భగవంతుని చేరుకోవాలనే తపన ఉన్నవాడికి గురువే ముందుకు నడిపిస్తాడు. అందువల్లనే గురువుయొక్క పాత్రకు అత్యున్నతమయిన గౌరవం యివ్వబడింది. అందుచేత మహామహిమాన్వితులయిన గురువులయొక్క ఆశీర్వాదాన్ని, దీవెనలను అందుకోవడానికే గురుపూర్ణిమను జరుపుకొంటున్నాము. ఇంకా మనము భగవంతునికి సర్వశ్య శరణాగతి చేసుకున్న యెడల మోక్షాన్ని పొందగలము. కిరాతకుడయిన వాల్మీకి "రామ, రామ" అనడానికి బదులుగా "మరా, మరా" అని జపించి మహామునిగా ప్రసిద్ధి చెంది 24,000 వేల శ్లోకాలతో రామాయణాన్ని రచించాడు. వాల్మీకి మహర్షిగా ప్రసిద్ధి చెందాడు.

పురందరదాసు "నిన్న నమద బలవోన్ దిద్దరే సకో" అని చెప్పాడు. అనగా ఆయన (భగవంతుని) యొక్క నామానికున్న శక్తే చాలు మనకి. అపుడు మనం ఇతరులలోని దోషాలను ఎంచకూడదు. బాబా బోధించిన విధానం కూడా అదే. ఈసందర్భంగా ఒక భక్తుడు "కామాన్ని జయించినా, క్రోధాన్ని మాత్రం జయించలేము. అపుడు మనమేమి చేయాలి?" అని ప్రశ్నించాడు. దానికి సమాధానంగా స్వామీజీ " ఈ దుష్టగుణాలను మనము పూర్తిగా విసర్జించదగినవి.

అత్యాశ గాని కోరిక గాని పెద్దపులిలాంటిది. పెద్దపులి తన దారిలోకి వచ్చిన ప్రతీ జంతువుమీద దాడి చేస్తుంది. ఆవిధంగా ఏకోరికయినా సరే హానికరమయినది. కోరికలు అనంతం. వాటికి అంతం అనేది ఉండదు. అదేవిధంగా లోభమనేదాన్ని ఎలుగుబంటితో పోల్చవచ్చు. ఎలుగుబంటి ఎపుడూ ఫలాలను, తేనెను సేకరించి తన గుహలో నిల్వ చేసుకుంటుంది. మనం కూడా సరిగ్గా అదేవిధంగా లోభంతోను దురాశతోను సంపదలను, ఆస్తులను కూడబెట్టుకుంటూనే ఉంటాము. కాని మనం ఈ చెడు లక్షణాలగురించి ఎందుకని బాధపడాలి? మనం వాటిని జయించడం చాలా కష్టం. అది నిజమే. అందువల్ల మనం చేయవలసినదేమిటి? మనము ఆభగవంతుని శరణు వేడుకొని ఈ విధంగా ప్రార్థించాలి. "హే భగవాన్! నువ్వే నన్ను కనిపెట్టుకుని నాయోగక్షేమాలను చూస్తూ ఉండాలి". ఈవిధంగా చేస్తే చాలు.

గురువుయొక్క ఆవశ్యకతను గురించి స్వామీజీ వివరిస్తూ ఈ విధంగా అన్నారు. "చూడండి. అసాధారణమయిన ప్రతిభ గలవారికి గురువు అవసరం లేదు. దానికి కారణం వారు అప్పటికే ఆధ్యాత్మికంగా ఉన్నతమయిన స్థానాన్ని పొంది ఉండటమే. (మిగిలినవారు అటువంటి అత్యున్నతమయిన స్థానానికి చేరుకోవాలంటే ఎంతగానో కష్టపడాలి). శేషాద్రిస్వామివారు చెప్పిన మాటలు నాకు గుర్తున్నాయి. 'నేను' కనక మరణిస్తే ప్రతివారు సంతోషంగా ఉంటారు. అనగా దాని అర్థం అహంకారం (నేను) నశిస్తే ప్రతివారు చాలా సంతోషంగా ఉంటారు. రమణమహర్షిగారు కూడా "మనం ఎక్కడినుంచి వచ్చామో తిరిగి అక్కడికే వెళ్ళితీరాలి" అని చెప్పేవారు. భగవానుడు చెప్పినదేమంటే "తత్వమిత్తు మహద్బాగో -- గుణకర్మ విభాగయోగం----" "త్రిగుణాలు" ఎవరయితే ఈ త్రిగుణాలను అధిగమిస్తారో వారు భగవంతునిలో ఐక్యమవగలరు. వారు భగవంతునిగా మార్పు చెందుతారు. ఆవిధంగా త్రిగుణాలను అధిగమించినవారిలో సెరూర్ గ్రామంలోని సదాశివ బ్రహ్మేంద్రగారు ఒకరు. మొత్తాం విశ్వమంతా (I) నేను నుండి ఉద్భవించిందని తెలుస్తుంది. కాని ఇక్కడ 'నేను' ( I ) అన్నది మనలో ఉన్నటువంటి చిన్నపాటి అహంకారం కాదు. అది 'ఆత్మ'. ఆ ఆత్మనుండే అన్ని జీవులు జన్మించాయి. ( ఆవిధంగా బాబా "నాయందెవరి దృష్టి కలదో వారియందే నాదృష్టి అని చెప్పారు. ఇక్కడ 'నేను' అన్నదానికి అర్థం ఏమిటి? ఇక్కడ 'నేను' అన్నదానిని తక్కువ చేసి చూపడంకాదు. కాని 'నువ్వు' అన్నది మాత్రం తక్కువగా చేసి

చెప్పడం. కాని 'నేను'అనగా ఆత్మ. మనమంతా చేయవలసినదేమిటంటే మనలోఉన్న ఆత్మని మేలుకొలపాలి. ఆవిధంగా చేసినట్లయితే మనలో ఉన్న ఆత్మ స్పష్టమవుతుంది.

'ఆత్మ' సకల జీవరాసులలోను ఉంటుంది. కాని ఆ ఆత్మని మనం ప్రకాశింప చేయాలి. మనలను ముందుకు నడిపించేది, రక్షించేది మనలో ఉన్న ఆత్మే. మనలో ఉన్న ఆత్మని ప్రేరేపించాలంటే నిరంతరం భగవన్నామస్మరణ చేసుకుంటు ఉండాలి. క్రమం తప్పకుండా విష్ణుసహస్రనామ పారాయణ కనక చేస్తూ ఉన్నట్లయితే కామ,క్రోదాలు మరేయితర చెడు లక్షణాలతో ఉన్నవాడినయినా వెనుకకు పట్టిలాగి సరియైన మార్గంలో నడిపిస్తుంది.

సేకరణ:http://telugublogofshirdisai.blogspot.in/2018/03/10.html

✠ ✠ ✠




✠ ✠ ✠










# ఉగాది పండుగ

1. శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం । శశివర్ణం చదుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ । సర్వ విఘ్నోపశాంతయే ।

2. శ్లో॥ శ్రీవాగ్దేవీం మహాకాళీం । మహాలక్ష్మీం సరస్వతీం ।
త్రిశక్తి రూపిణీ మంబాం । దుర్గాంచండీంనమామ్యహ ॥

3. శ్లో॥ ఆదిత్యాయన సోమాయ । మంగళాయ బుధాయచ ॥
గురు శుక్ర శనిభ్యశ్చ । రాహవే కేతవే నమః ॥

ఓం గం గం గం గణపతయే నమః

ముఖ్యముగా మీ తెలుగు అసోసియేషన్ సిడ్నీ (ఆస్ట్రేలియా) వారందరికి శ్రీ విళంబి నామ సం॥ (2018-19) శుభాకాంక్షలు అందరికి ఈ నూతన సంవత్సరం శుభం జరగాలని ఆ పార్వతి పరమేశ్వరులను ప్రార్థిస్తున్నాను.

**ఉగాది పండుగ :- కాలగమనాన్ని గుర్తించుటకు ఏర్పడిన గణితమునే "యుగాది" అంటారు (లెక్క ఆరంభ సమయమే "ఉగాది")**

| | | |
|---|---|---|
| ఉ | ---------- | అంటే నక్షత్రం |
| గా | ---------- | గమనం లెక్కించుట |
| ది | ---------- | ప్రారంభించిన రోజు |

ఓం కాలాయ నమః కాలాతీతాయ నమః కాలం, చక్రం లాంటిది. నిచ్చెన లాంటిది కాదు. నిచ్చెనకి ఆఖరు వుంటుంది. చక్రానికి ఆఖరు వుండదు మళ్ళీ మొదలవుతుంది. అంటూ వేదాలలోను, పురాణాలలోను కాలం యొక్క గొప్ప తనాన్ని వివరించారు. ఈ ఉగాది ప్రతి సం॥ము చైత్ర శుద్ధపాడ్యమితో మొదలవుతుంది. వసంత ఋతువులో వస్తుంది.

**ముఖ్యముగా ఈ ఉగాది నాడు చేయవలసిన కార్యాలు కర్తవ్యం.**

1. గృహమును శుభ్రముగా నీటితో కడిగి గడపలకు పసుపు / కుంకుమ పెట్టుకోవలెను. గడప క్రింద భాగం లక్ష్మీ / పై భాగం నారాయణుడు అందుకే పైన మావిడి తోరణం కట్టాలి.
2. ప్రతి మంగళ కార్యం తలంటుతోనే ప్రారంభం అవుతుంది. ఈ ఉగాది నాడు తైల అభ్యంగన స్నానం చేయాలి.

Belhaven Manor
a function lounge
82 Station Street,
Wentworthville-2145
Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683
e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au

3. ఉగాది నాడు అభ్యంగన స్నానం (తలంటి పొసుకొనుట) చేయని వారికి నరకప్రాప్తి అని శాస్త్రం చెపుతుంది.
4. ఉగాది నాడు నూతన వస్త్ర ధారణ, శక్తి లేకుంటే కనీసం కొత్త జేబురు మాలు అయినా తీసుకోవాలి.
5. ఉగాది పచ్చడి దేవునకు నివేదించి ప్రసాదంగా తీసుకోవలెను. ఉగాది పచ్చడి --
   (1) వేపపువ్వు (2) మామిడి కాయ (3) కొత్త చింతపండు (4) బెల్లం (5) ఉప్పు
   (6) మిరియాలు ఈ ఆరు రకాల రుచుల యొక్క అంతరార్థం ఆ సంవత్సరంలో వచ్చు సుఖదుఃఖములను సమానంగా స్వీకరించువలెనని అర్థం.

6. పంచాంగ శ్రవణం :- దీని వల్ల సంపదలనిచ్చేది. మంగళకరమైనది. శతృవుల పీడను తొలగించేది. చెడు కలల వల్ల కలిగే దోషాన్ని నివారించేది. గంగా స్నానంతో సమానమైన పుణ్య ఫలాలను అందించేది. గోదాన తుల్యమైన శుభఫలితాలు కలిగించేది. ఆయుష్షును పెంచేది. సంతానానికి అభివృద్ధికరమైనది. అనేక కర్మలు సాధించటానికి హేతువైనది. అంతవిశిష్టతే ఈ పంచాంగ శ్రవణం వల్ల లభిస్తుంది.

పంచాంగ శ్రవణం అనగా తిథి, వార, నక్షత్ర యోగ కరణాలను గురించి తెలుసుకొనుటయే.

1. తిథి, గూర్చి తెలుసుకుంటే శ్రేయస్సు/ సంపద కల్గును.
2. వారం గూర్చి తెలుసుకుంటే ఆయుష్షువృద్ధి.
3. నక్షత్రం గూర్చి తెలుసుకుంటే పాపహరమనీ (మన పాపాలు పోవుట)
4. యోగం గురంచి తెలుసుకుంటే రోగ నివారణమనీ.
5. కరణం గురించి తెలుసుకుంటే, కార్యసిద్ధి కల్గుతుంది.
   ఈ ఐదింటిని తెలుసుకుంటే పంచాంగ శ్రవణం అంటారు.

ఈ పంచాంగ శ్రవణం ద్వారా (పంచాంగాలతో కూడుకున్న) అంశాలను మనం గమనించడం ద్వారా ఆ సంవత్సరములో తాము చేయదలచుకొన్న పనులు తక్కువ శ్రమతో పూర్తి అవుతాయా? ఎక్కువ శ్రమ అవసరం అవుతుందా? పని పూర్తి చేయగలమా? ఏవైన ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలా? ఆరోగ్య, మొదలైన విషయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి మొదలైన అంశాలను ప్రత్యేకంగా గమనించి సంవత్సరాన్ని ప్లాన్ చేసుకునే అవకాశం ఉంటుంది.

**ఉదా :-** జాతకం లోను / గోచారంలోను గురు గ్రహ బలం లేకపోతే గురువు ఫైనాన్స్ మేటర్స్‌కి కారకుడు ముందుగా తెలుసుకున్నందువల్ల, ఫైనాన్స్ విషయంలో ముందు జాగ్రత్తగా శ్రద్ధ తీసుకొనుట లేకపోతే అనవసర అప్పులు, ఖర్చులు వస్తాయి. ఫైనల్‌గా పంచాంగ శ్రవణం. అనే మాటకి అర్థం. నిత్యం జాతకమును గూర్చి తెలుసుకొనుట. జాతకం అనగా మీ యొక్క పూర్వకర్మ తెలుసుకొనుట, నవగ్రహములు

సాక్షాత్ హరి, హరనారాయణ స్వరూపాలు. మన కర్మను ప్రభావితం చేస్తాయి. ఇది ఎవ్వరు మార్చలేరు. పూర్వజన్మలో చేసుకున్న మంచి, చెడు (పుణ్యం, పాపం) లను జాతకుడు ఈ జన్మలో ఏ రకంగా అనుభవిస్తాడు అనేవి జాతక చక్రం ద్వారా తెలుసుకోవచ్చును. ఇది భగవత్ నిర్ణయం.

1. జ్యోతిశాస్త్రము సత్యము అని నిరూపించుటకు సాక్ష్యాలు, ఎన్నో లక్షల కోట్ల మైళ్ళదూరంలో వున్న సూర్య, చంద్ర గ్రహణాలు పౌర్ణమి, అమావాస్య సం॥ము ముందుగా పంచాంగంలో వ్రాయుట, వ్రాసినది 100% మనము చూచుట. వాల్మీకి రామాయణంలో శ్రీరామ చంద్రుని జాతక చక్రము వాల్మీకి మహర్షి శ్లోక రూపంలో వివరించుట మహాభారత ఘట్టమున శ్రీ కృష్ణుని జన్మకాలమును, జాతక చక్రమును, వ్యాస మహర్షి వివరించుట, మొదలగునవి జ్యోతిష శాస్త్రము సత్యమని నిరూపించే సాక్ష్యాలు.

2. భగవంతుడు ఉన్నాడా లేడా? భగవంతుడు ఎక్కడో లేడు. నీ శరీరం మొత్తం భగవంతుడే ఉదా॥ ఒక వ్యక్తి డ్యూటీ 8 గంటలు చేస్తాడు. 8 గంటలు దాటితే ఓవర్ టైమ్ తీసుకుంటాడు. అయినా 24గం॥ దాటిన తర్వాత ఇక డ్యూటీ చేయలేడు, కాని మన శరీరంలో అమర్చిన గుండెకు శలవులేదు / పండుగ లేదు / ఆదివారం లేదు / రెస్ట్ అసలేలేదు. కేవలం భగవంతుని అనుగ్రహం మీదనే నడుస్తున్నది అని తెలుసుకోవలెను. ఇంతకంటే వేరె ఉదాహరణ ఏమవున్నది ?

**ఓం తత్సత్ సర్వేజనా సుఖినభవంతు**

**శుభం**

**నాకు ఈ అవకాశం యిచ్చిన తెలుగు అసోసియేషన్ అకాడమీ సిడ్నీ (ఆస్ట్రేలియా) వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వచ్చే సంచిక నుండి మెడికల్ అస్ట్రోలాజి ప్రారంభం చేస్తాను.**



రచయిత

(పి.వి.ఎల్.కె. ప్రసాద్)

**Jyothishya Ratna**
**Ayodhya Nagar, 20-3/1-34**
**Gandhi Nagar (PO)**
**Vijayawada - 520 003.**
**ANDHRA PRADESH STATE**
**INDIA.**
**Cell : +61 9000909146**

**Place : VIJAYAWADA**
**Date : 05-03-2018**








# పంచాంగం – ప్రాముఖ్యత

నేతి శివరామక్రిష్ణశాస్త్రి, సిడ్నీ

పంచాగం యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుసుకుందాం. పంచాగం అనగా తిధి, వార, నక్షత్ర, యోగ కరణాలనే అయిదు అంగాలతో కూడినది. పంచాగ కాలగణనంలో చాంద్ర సౌర బార్హస్పత్య మానములు ప్రసిద్ధమయినవి. పంచాగ కాలగణనంలో చాంద్ర సౌర బార్హస్పత్య మానములు ప్రసిద్ధమయినవి.

చాంద్రమానం చైత్రశుద్ధ పాద్యమి నుంచి మొదలవుతుంది.సౌరమానంలో సంవత్సరం మేష సంక్రమణం నుంచి మొదలవుతుంది. అక్కడనుంచి మేషమాసం వృషభ మాసం మొ|| 12 నెలలు 12 రాసులలో రవి ప్రవేసించినరోజు నుంచి మొదలవుతాయి. ఇకపోతే బార్హస్పత్యమానం ఉత్తరాది రాష్ట్రాల్లో వాడతారు. ఇది బ్రుహస్పతి గమనం మీద ఆధారపడివుంటుంది. ఇక చాంద్రమాస ప్రారంభం రెందు రకాలుగా వుంటుంది.దాక్షిణాత్యులు  అమవాస్యాంత మాసం వుత్తరాదిన  పౌర్ణమాస్యాంత మాసం వాడతారు.  ఉదాహణకి చైత్రమాసం ఆరంభం ఫాల్గుణ బహుళ  అమావస్య తరువాత దినం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు మొదలవుతుంది. పౌర్ణమాస్యాంత మాసాలు వాడే ఉత్తరాది వారికి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి మరుసటి రోజు పాడ్యమినాడు మొదలవుతుంది. అనగా ఉత్తరాదిని  వాడే పౌర్ణమాస్యాంత మాసం ఒక పక్షం వెనక పడి వుంటుంది. పూర్వం సూర్యుని నీడ (sun dial) ఆధారంగా కాలగణనం ఆయా ప్రాంతాలకి పరిమితమై వుండేది. ఒక రోజులోని కాలాన్ని ఘడియలు విఘడియలు లిప్తలు విలిప్తలుగా విభజించి పాత  పంచాంగాలు వ్రసేవారు.కాలక్రమేణ వాటిస్థానంలో గంటలు నిమిషాలు సెకొండ్లు వాడుకలోకి వచ్చాయి. దీన్నే గంటల పంచాంగమని అంటారు. పాత కాలమానంలో  రోజుకు 60 ఘడియలు. ఒక ఘడియకి 60 విఘడియలు.  పంచాంగ గణనంలో ప్రాచీనమైన సూర్య సిద్ధాంతం ఆధారిత గణితం నవీన ద్రుక్సిద్ధాంత ఆధారిత గణితం  ప్రచారంలో వున్నాయి.ప్రపంచంలో వున్న దేశాలన్నీ కొన్ని మండలాలుగ విభజించారు. భారతదేశంలో 82.30 E రేఖాంశంలో వుండే  ప్రాంతీయ కాలాన్నిIndian Standard Time ( IST )నిర్ణయించారు  ఆస్ట్రేలియా చాల  పెద్ద  ఖండం అవదం వలన 3 ప్రధాన ప్రాంతాలుగా విభజించారు. 152.0E అక్షాంశ రేఖ మీద వుండే ప్రాంతీయ కాలాన్ని Australian Eastern Standard Time (AEST) గా నిర్ణయించారు.ఈప్రాంతంలోనే ముఖ్యమైన Sydney, Brisbane, Melbourne, Canberra నగరాలు వున్నాయి. భూమధ్య రేఖకు దూరంగా వుండే నగరాల్లో వేసవిలో దినప్రమాణం ఎక్కువగా వుంటుంది. అందుచేత 6 నెలలు గడియాన్ని ఒక గంట ముందుకు తిప్పి (AEDT) గా వ్యవహరిస్తారు.తూర్పు దిక్చక్రం మీద ఉదయించే రాసిని లగ్నమని అంటారు. భూమి తనచుట్టు తాను తిరుగుటవలన సుర్యోదయ సుర్యాస్తమయములు లగ్నోదయ లగ్నాస్తమయమములు కల్గుచున్నవి. సూర్యుని చుట్టూ తిరుగుటవలన సంవత్సరములు ఋతువులు మొ|| వస్తాయని అందరికి తెలుసు. ఇవికాక పంచాంగంలో సుదూర ప్రాతంలో పరిభ్రమించే గ్రహాల గణనంలో భూమిని ఒక చుక్కగా (point source) భావిస్తారు. అనగా ఆ గ్రహాల స్తితిని భూకేంద్రానికి లెక్క కడతారు (geo-centric longitude). గ్రహ స్థితిని UTC (Universal Time) లో చూపుతారు. దానిని వారి వారి standard time లోకి మార్చుకుంటారు. ఉదాహరణకు పౌర్ణమి 11 గం మొదలవుతుందనుకొంటే అదే భారతకాలమానం ప్రకారం ఉదయం 5.30 IST మొదలవుతుంది.

అదే ఆస్ట్రేలియాలో ముందు రోజురాత్రి 1 గం (AEDT) లేక అర్ధరాత్రి 12 గం (AEST) మొదలవుతుంది. ఈవిధమైన మార్పులు తిధి నక్షత్ర గ్రహ గతులకు సరిపోతుంది. కాని, భూభ్రమణము వలన కలిగే సుర్యోదయ సుర్యాస్తమయమములు ఈవిధమైన Zonal offsetsకలిపితే రావు. అవి అక్షాంశము ( latidude) పై ఆధారపడి వుండుట వలన ఆయా ప్రాంతపు అక్షాంశానికి గుణించవలసిఉంటుంది. అందుచేత భారతదేశంలో గుణించిన ముహుర్తాలకి zonal offsets తో మార్పు చేయడం సరి కాదు. నవీన కాలంలో భారతీయులు ప్రపచమంతా విస్తరించి వుండడంచేత ప్రతి ప్రాంతానికి గుణించిన పంచాంగాలు వాదుకలోకి వచ్చాయి. ఆయా ప్రాంతములకు గుణించిన పంచాంగములు వాడడం శ్రేయస్కరం!

✠ ✠ ✠

**ఉగాది కవిత** సారధి మోటమఱ్ఱి, సిడ్నీ

**2018 శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు**



- ఉష: సంధ్యతో.. ఒకనాటి ఉష: కాంతితో –
- మారలేదోయ్ ఈ లోకం – చరితలో!
- పొంగి పొరలే జలధికి అవధేది?
- నింగి కెగసే ఆశలకు అంతేది?
- మునగ చెట్టు నెక్కించే మాటకేది నిలకడ –
- మాటకున్న మైకం కల్లు కెక్కడిది!!
- తేనెలూరే మాటలు ప్రక్కకు నెట్టి
- మాట వెనుక మర్మము గానవోయ్!
- ముందు నడిచే ఆకలిని జయించి –
- వెనకటి మెదటిని ముందుకు నడపవోయ్!
- పొసగని ఆరు రుచుల పచ్చడి
- అందిస్తుంది.. ఓ అనుభవ సందేశము –
- జీవితం ఎల్లప్పుదు గులాబీలబాటే కాదని,
- ఏ తీపితనం ఎల్లప్పుడు ఉండదని ...
- మీకు, నాకు, అందరికీ తెలిసినా –
- చెబుతున్నా.. ఉగాది యుగాదిగా మారాలని!!

✠ ✠ ✠

**శ్రీరామ శరణం** **శ్రీ పెయ్యేటి రంగారావు,** హైద్రాబాద్

ఆ.వె. రామచంద్ర! మహిమ రాతియుగానను
జూపితంచు బల్క జూడనేల?
నేటి ఘడియ గనుమ, నేనెగాదెందరో
ఇడుములందుజుంటిమి దయ గొనవె?



ఆ.వె. ఊయి జూడ నొందె రాముని దయ జేత
నాతి రూపు, నమ్మ నాకు నవదు
ఆర్తి తోడ వేడ నాలకింపవు గద
నీదు లీలలన్ని నిజము, చెపుమ?

ఆ.వె. రామ యనగ ముక్తి రానౌనట వినవె?
మూడు మార్లు రామమూర్తి జపము
వేయి మార్ల ఫలము వేగమిడు నిజము
కనుక దలచు చుంటి నిన్నె రామ!

ఆ.వె. సిరులు కోరనయ్య శ్రీపతి! క్షణిక సు
ఖాల నడుగనయ్య కామిగాను
రామ నీదు కొలువు రాజీవలోచన
వేడుచుంటినయ్య వేగమిడుము.

ఆ.వె. ఇటుల నుండవలెను ఇదియే బ్రతుకు సార
మంచు దెల్పి విధులు మందికిలను
తెలియజేయవచ్చె తెలవుల తీరుల
రాముడనగ హరియె రారె దెలియ?

✠ ✠ ✠



**నాకు పెళ్ళికి వెళ్ళాలనుంది..** **శ్రీ పెయ్యేటి రంగారావు** హైద్రాబాద్

- ఎక్కడైతే నిశ్చితార్థం పెళ్ళి అంత హంగామాగా చెయ్యరో, ఆ పెళ్ళికి వెళ్ళాలనుంది.
- ఎక్కడైతే వధూవరులు ముహూర్తానికి ముందే దండలు మార్చేసుకుని, వేదిక మీద నిల్చుని శుభాకాంక్షలు, కానుకలు అందుకోరో, ఆ పెళ్ళికి వెళ్ళాలనుంది.
- ఎక్కడైతే ఆహ్వానితులు, పెళ్ళికి ముందే దండలు మార్చేసుకుని వేదిక మీద నిల్చున్న వధూవరులకు కానుకలు ఇచ్చేసి, గబగబా విందు భోంచేసి, ముహూర్తానికి ఉండకుండా వెళ్ళిపోరో, ఆ పెళ్ళికి వెళ్ళానుంది.
- ఎక్కడైతే బఫే విందులు కాకుండా చక్కగా టేబుల్స్ వేసి, అరటి ఆకులలో పెళ్ళివారు ఆప్యాయంగా వడ్డనలు చేస్తారో, అటువంటి విందు వున్న పెళ్ళికి వెళ్ళాలనుంది.
- ఎక్కడైతే చాట్ లు, కుర్మాకూరలు, బిరియానీలు, పులావ్ లు కాకుండా, పులిహోర, బొబ్బట్లు, బూరెలు, తెలుగు కూరలు, తెలుగు పచ్చళ్ళు, పులుసు, చారు, గడ్డపెరుగు వడ్డిస్తారో, అటువంటి విందు ఏర్పాటు చేసిన పెళ్ళికి వెళ్ళాలనుంది.
- ఎక్కడైతే పెళ్ళి వేదిక చుట్టూ విడియోగ్రాఫర్లు కాకుల్లా మూగి, ఆహ్వానితులను పెళ్ళి చూడకుండా చెయ్యరో, ఆ పెళ్ళికి వెళ్ళాలనుంది.
- ఎక్కడైతే అనవసరపు ఆర్భాటాలు, ఆడంబరాలకు పోయి, డబ్బు దారుణంగా దుబారా చెయ్యరో, ఆ పెళ్ళికి వెళ్ళాలనుంది.

✠ ✠ ✠

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

# ఉగాది షడ్రుచులు

**శ్రీమతి సంధ్య గొల్లమూడి** హైద్రాబాద్

ఆటవెలదులు:



1) విరులు సిరులు ఝరిన విరివిగ గురియగ రమ్మని
పిలువగను రాగ యుగము నరుడు నారి తమదు నట్టిల్లు
నిండుగా వెలగ వలయు నిండ వెన్నె లవలె

2) ధేను వదిగ కామ ధేనువనగనదే తనదు యింట నిలువ
తరచి పిలువ వచ్చి నిలిచు తాను వనమహా లక్ష్మియు ఆరు
రుచుల తోడ యావరించు

3) తినగ గలిపి రుచులు తీరుగ యారును మనసు
మురియు యేమి మనదు యాది! భావ మేది యైన
భాగ్యమ్మ్మ మనదిగా తినుము విడువ కుండ తేరు కొనుము

4) ఆది యంత ములను యారుగా జేసియు పుట్టు యేడ్పు
గాదే పుడమి మీద వగరు పొగరు లేదు వగచి చూడంగను
చేదు యగును ముదిమి చేర దివికి.

5) తినగ యారు రుచులు తిరుగు లేకను మీరు భార
మగును మనసు భావనలకు యేమి జరుగుననుచు యేడాది
యంతను యెరుక చేయుననుచు యేల బెరుకు.

6) మరువ కమది నిలుపు మరు భూమి యువునుగ
యీశుడుండు గాద యీల వేసి తనదు భావనేగ తరుల రుచి
గలుపు ఏక సూత్ర మేగ ఈశు గోర

7) రోజు మారు నువ్వు రోజుల్లో ఒకరవు నేడు నీది గాదు
నాడు రాదు చెప్పు సంతసముగ గొప్ప మొదటి రోజు మరువ
కమది గొలువు పరమ శివుని.

✠ ✠ ✠





# పుష్పదరహాసము     **ప్రసాద్ కట్టుపల్లి** - హైద్రాబాద్

తే.గీ : తెల్ల వారంగ యేతెంచి తిటకు, కంటి
కమ్మని కమనీయ లతలు నెమ్మదిగొని !
ఊగు చున్నవి పువ్వులు తూగు చుండె
మంచు బిందువు లద్దిన మత్తు తోడ !!.......1

తే.గీ : వాయు దేవుడు వీరికి వాయి దమునె
అన్న చందము విరులన్ని నన్ను.బిలిచె!
చేరి నంతనె కోయంగ  చేయి చాచ
తుంచ పాపము తగదని తోచె మదిని  !!......2

తే.గీ : పువ్వు లన్నియు పక్కున నవ్వ సాగె
బెదురు చూపుల నామది బేల గాంచి !
పలికె నీరీతి విరులన్ని కులుకు లొలక
మాదు చెలువము మీకేమి చేదు నొసగె !!......3

తే.గీ: అడవి జీవిత మల్పాయ్షు యనుట యేల !
ముళ్ళ తోడుగ మమ్ముల ముడులు వేసి
తెగడు నమ్మలు యయ్యలు,యెగువ సామి
మొదటి  పూజకు మీకన్న ముందు మేము.!!....4

కం,: ద్వేషం బెరుగము మేమున్,
రోషం బుండదు గనంగ, రూపముతో సం
తోషం బంచెదము జనులు
వేషం బేసియు, నిరతము వేడుక సల్పన్ !!.....5

కం. :కోయగ మీరలు మమ్ముల
తీయగ తైలము కుతకుత తెరలిన నేమీ
వేయము కేకలు మేమును
హాయిగ నిత్తుము పరిమళ యత్తరు మీకై......6

తే.గీ: తీరు కీటకములు మమ్ము కోరు చెలిమి,
కూడు కొరకు మా పైననె దాడి సేయ!
మిగులునేని జనుల కిమ్ము మీర లనుచు
మధురమైన తేనె నొసగి మరలు మేము!!......7

కం.: రమణుల శిరమున నుందుము
నమతుడు మన్మద శరముగ నాటన్ గనరే !
నిమర గలముమే మింపుగ
అమర జవానులు కడపటి యాత్రల్  బొందన్ !!.....8

కం: పూజలు సల్పగ గావలె
మీజనులకు మేము సకల మేర్పడ జేయన్ !
ఈజగమున గల నెవ్వరి
కీజయ కీర్తులు బడయను, కీడున గూడన్ !!.........9

కం.: గట్టిగ గట్టిన మాలలు..
పట్టుక తొడిమలును గుచ్చి పంక్తులు పేర్వన్
కట్టగ తోరణములుగా
చెట్టున పూసిన యటులుగ సిరులను పంచున్!!...10

కం.: పువ్వుల పానుపు లగుదుము
నవ్వుల రేడుకు విరివిగ నగవులు బంచన్ !
రివ్వున పరిమళ మిడుదుము
సవ్వడి చేయము నలుపగ సరసము లందున్ !!----11

కం,: మీరలు తుంచక పోయిన
నేరక నిలువ తగముగద, నెన్నటి కైనన్ !
చేరగ వలయును మేమును
ఆరక మునుపే సొగసులు,యంపిన వానిన్ !!-12

ఆ,వె: వాడి పోక తగదు నేడైన రేపైన
రాలి తీర వలయు రాత మాది !
తుంచి సాగ నంపు మంచి తావునకని
వేడు చుంటి మనియె, వేడు కొనియె !!--------13

ఆ,వె: విరిసి విరియ నున్న విరిబాల లన్నియు
కరము లెత్తి మోడ్చి కరుణ గోర !
మనసు నొప్పు కున్న మన్నించ నెంచితి
తుంచె నొక్క పువ్వు నెంచి నేను !!-----------14

తే.గీ: కోడి కూతల తోడుగ నేడు విరియ
తిరుగ కన్నియల్,లేదూడ పరుగులాడ !
గౌర వించియు వనలక్ష్మి ఘనము నొసగ
పూల వానలు నామీద పూత కురిసె !!---------15

# ట్యూబ్ లైట్

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి

సుజాతకి కొత్త ఇల్లు బాగా నచ్చేసింది.  అద్దె కొంచెం ఎక్కువే.  ఐతే ఏం?  అన్ని వసతులూ వున్నాయి.  ఎవరితోనూ ఏ గొడవా వుండదు.  ఇండిపెండెంట్ హౌస్.  కిచెన్ కూడా చాలా విశాలంగా వుంది.  పెద్ద హాలు, మూడు బెడ్ రూమ్స్, ఇంకా ఇదిగాక చిన్న సెపరేట్ రీడింగ్ రూమ్, డైనింగ్ రూమ్, సిటౌట్, కారు పార్కింగ్, కొత్తగా కట్టిన ఇల్లు.  పిల్లల చదువులకి ఇబ్బంది వుండదు.  ఎంతమంది చుట్టాలొచ్చినా బ్రహ్మాండంగా సరిపోతుంది.  ఇల్లు గలవాళ్ళు కొత్తగా ఈ ఇల్లు కట్టుకున్నాక అనుకోకుండా కొడుకు దగ్గరకి అమెరికా వెళ్ళిపోవలసి వచ్చింది  అందుకని ఎన్నాళ్ళైనా హాయిగా వుండచ్చు.  ముఖ్యంగా వాటర్ ప్రాబ్లెం లేదు.  ఇరుగు పొరుగుల బాధ లేదు.  అంతకు ముందరి ఇళ్ళలో వున్నప్పుడు నీళ్ళు సరిగ్గా రాక, ఇరుగు పొరుగు వాళ్ళు సరిగ్గా పట్టుకోనివ్వక, ఉత్తినే వాళ్ళు పెట్టే గొడవలతో ఎన్నో కష్టాలు అనుభవించ వలసి వచ్చింది.  ఆ ఇళ్ళల్లో పడ్డ కష్టాలన్నీ క్షణకాలం గుర్తుకు తెచ్చుకుని, ఆ ఆలోచనల్ని తుడిచేసి, ఆనందంతో ఇల్లంతా కలయ దిరుగుతూ హాల్లోకొచ్చింది సుజాత.

' ఏమండీ, ఇల్లు చాలా బాగుంది కదూ?' అని భర్తతో అంటూ చీకటి పడుతూండడంతో హాల్లో ట్యూబ్ లైట్ వేద్దామని స్విచ్ బోర్డు మీద స్విచ్ లన్నీ నొక్కడం మొదలుపెట్టింది.

ఒక స్విచ్చికి బైటి లైటు వెలిగింది.  ఇంకో స్విచ్చాన్ చేసింది.  సిటవుట్ లో లైట్ వెలిగింది.  ఇంకో స్విచ్ కి ఫేను తిరగడం మొదలు పెట్టింది.  మరో స్విచ్చాన్ చేస్తే ఏదీ వెలగలేదు.  ఇంకో స్విచ్ కి ట్యూబ్ లైట్ వెలిగి మళ్ళీ ఆరిపోయింది.  మరో స్విచ్ కి ఇంటిచుట్టూ వున్న బల్బులు వెలిగాయి.  మరో స్విచ్చాన్ చేసింది.  దేనిదో తెలీలేదు.  ఇంతకీ ఇందాక వెలిగి ఆరిపోయిన ట్యూబ్ లైట్ స్విచ్ ఏదో తెలీలేదు సుజాతకి.  ఇది కాదు పనని, ఇంతదాకా వేసిన స్విచ్ లన్నీ ఆర్పేసింది.  మళ్ళీ అన్నీ వేసింది.  మళ్ళీ అన్నీ ఆర్పింది.  మళ్ళీ అన్నీ వేసింది.  ఏ స్విచ్ కో ట్యూబ్ లైట్ వెలిగి ఆరిపోయింది.  ఈలోగా కరెంట్ పోయింది.  మళ్ళీ ఐదు నిముషాలకే కరెంటు వచ్చింది.  అన్ని లైట్లూ వెలిగాయి కాని, ట్యూబ్ లైటు వెలగలేదు.

ఇక ఒక నిర్ధారణకి వచ్చేసి, ' ఏమండీ, ట్యూబ్ లైట్ స్విచ్ పని చేయటల్లేదు.  ఒకసారి ఎలక్ట్రీషియన్ ని పిలిపించండి ' అంటూ భర్త వీరేంద్రతో కంగారుగా అంది సుజాత.

' వచ్చి గంటన్నా కాలేదు, అప్పుడే కంప్లైంట్స్ కవుంటర్ తెరిచావా?  అసలే ట్యూబ్ లైట్ కదా?  వెలుగుతుందిలే, కాస్త ఓపిక పట్టు.  కొత్త ఇల్లు కనక ట్యూబ్ లైట్ స్విచ్ కనుక్కోవడానికి  కొంత టైం పడుతుందోయ్.  ఈలోగా స్విచ్ లన్నీ వేసి, తీసి, టైప్ చేస్తూండు.  ఏ స్విచ్ దేనికో తెలుస్తుంది.  ముందు కరెంట్ రానీ, టైప్ చేద్దూగాని.  ఈ సామాన్లన్నీ ముందర సర్దనీ.  తర్వాత నీ రచనా వ్యాసంగాన్ని ప్రారంభించ వచ్చు.  అప్పటికి కరెంట్ వచ్చి ట్యూబ్ లైట్ కూడా వెలుగుతుందిలే.  అవు సుజీ!  ఈ రోజు ఏదో కొత్త కథ ప్లాన్ చేస్తానన్నావు కదా?  ఏమా కథ?  అన్నట్టు మన శాస్త్రజ్ఞులు చెయ్యబోతున్న కొత్త రాకెట్ ప్రయోగం ఈ రోజే కదా?  టి.వి.లో అర్ధరాత్రి పన్నెండు గంటలకి ప్రత్యక్ష ప్రసారం కూడా వుంది.  కేబుల్ కి డబ్బు కట్టి వస్తా.  వెంటనే కనెక్షనిచ్చేస్తాడు.  వంటేం చేయక్కర్లేదులే.  హోటల్లో భోంచేద్దాం.'

*******************************

ఘోర-8 నౌకని శాస్త్రజ్ఞులు అహర్నిశలు కష్టపడి తయారు చేసారు.  అంతరిక్షంలోకి పంపడానికి రంగం సిద్ధం చేస్తున్నారు.  అన్నీ సరిగ్గా వున్నాయో, లేవో శాస్త్రజ్ఞులందదరూ జాగ్రత్తగా పరిశీలించి చూసారు.  ఇది కనక విజయవంతమైతే ప్రపంచ దేశాలన్నిటి లోకి భారతదేశానికి మంచిపేరు వస్తుంది.  ఇది చాలా శక్తివంతమైనది.  దాని ఉపయోగాలు ప్రపంచ దేశాల వారందరికీ టెలివిజన్ల ద్వారా తెలియజేస్తున్నారు.  ఇంతవరకు అంత గొప్ప నౌకని ఎవరూ తయారు చేయలేదు.

అంతరిక్షంలోకి రాకెట్ ప్రయోగించే రోజున అర్ధరాత్రి పన్నెండు గంటలకు ప్రత్యక్ష ప్రసారం వీక్షించడానికి అందరూ ఎంతో ఆసక్తిగా టెలివిజన్ల ముందర కూచున్నారు.  అంతరిక్షంలోకి వెళ్ళే ముగ్గురు శాస్త్రజ్ఞులు వారానికి సరిపడ మంచినీళ్ళు, ఆహార పదార్థాలు కూడా తీసికెడుతున్నారు.  బంధువులు, స్నేహితులు, శాస్త్రజ్ఞులు అందరూ వాళ్ళకి బొకేలు ఇచ్చి, మెడలో దండలు వేసి, నుదుట కుంకుమ దిద్ది వీడ్కోలు చెబుతున్నారు.  అందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.  ఆఖరిసారిగా ఆ శాస్త్రజ్ఞులు ముగ్గురూ అందరికీ చేతులూపి దర్పంగా అంతరిక్షనౌక ఘోర-8 లోకి ప్రవేశించారు.  తలుపులు మూత పడ్డాయి.

టి.వి. ఛానెళ్ళలో అన్నీ కనబడుతున్నాయి.  అన్ని దేశాలవారు, దేశ విదేశాల పెద్ద శాస్త్రజ్ఞులు ఘోర-8 ని టి.వి.లో దీక్షగా చూస్తున్నారు.  ఇది గనక

విజయవంతమైతే భూలోకం, స్వర్గలోకం, నరకలోకం, నక్షత్రమండలం, నక్షత్రమండలంలో పెళ్ళిళ్ళలో వధూవరుల చేత కనిపించక పోయినా, కనిపించిందని చెప్పించి, పురోహితుడు చూపించే అరుంధతీ నక్షత్రంతో సహా నవగ్రహాలు, సూర్యచంద్రులు, నక్షత్రాలు - వాటి విధి నిర్వహణా విశేషాలు ఎప్పుడు ఎలా వుంటాయో, భూకంపాలు ఎప్పుడు వస్తాయో, వర్షాలు ఎప్పుడెప్పుడు, ఎక్కడ ఎలా పడతాయో, సునామీలు కూడా ఎప్పుడొస్తాయో - ఇలా అన్ని వివరాలూ చూడచ్చు. ఇంకో విచిత్రం ఏమిటంటే మన అటేడు తరాల పూర్వీకులు, పితృదేవతలు కూడా కనిపిస్తారు! వారి ఆత్మలతో మాట్లాడవచ్చు. అందుకే అంతటి మహాద్భుత శక్తివంతమైన ఈ ఘోర-8 క్షిపణిని చూడటానికి ప్రపంచం యావత్తు ఉత్కంఠతో ఎదురు చూస్తోంది.

ఘోర-8 అంతరిక్షనౌక మీట నొక్కారు. పెద్ద శబ్దం చేసుకుంటూ, పొగలు చిమ్ముతూ వాయువేగంతో పైకి దూసుకు పోయింది.

ఇంకాసేపట్లో సూర్య చంద్ర నక్షత్ర మండలాలు, స్వర్గ నరకాలు, తమ పితృదేవతలను చూడవచ్చని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అంతే కాదు, చంద్రమండలంలో స్థలాలు కూడా కొంటున్నారని ఆ మధ్య వార్తలొచ్చాయి. ఈ వెళ్ళిన వాళ్ళు చూసి చెబుతే, దాన్ని బట్టి ముందరే స్థలాలు కొని ముందు తరాల వారికి ఇళ్ళు కట్టించవచ్చు. అసలే భూమి మీద చీమ కూడా దూరే సందులేని ఈ భాగ్యనగరంలో అపార్ట్ మెంట్లు కట్టేస్తున్నారు. రాకెట్ లో ఆ ముగ్గురూ ప్రయాణిస్తూ అద్దంలోంచి దీక్షగా కిందకి చూస్తున్నారు. ప్రతి విషయం ఎప్పటికప్పుడు సంకేతాల ద్వారా అందజేస్తున్నారు. తరవాతేం జరగబోతోందో అని అందరూ టి.వి.ల ద్వారా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఇంతలో వాళ్లలో ఒకడు ఒక మీట నొక్కాడు. అంతే, ఒక్కసారిగా చీకటి అలుముకుంది. ఉరుములు, మెరుపులు, పిడుగులు పడ్డ శబ్దాలు! భయంకర వాతావరణం నెలకొంది. ఏం జరగబోతోందో టి.వి. చూద్దామంటే అసలు కరెంటే లేదు!

అందరిలో నిరాశ, నిస్పృహ, మంచి దృశ్యాలని చూడలేక పోయామనే బాధ! పాడు కరెంటు, ఇప్పుడే పోవాలా?

ఇండియాలో కరెంటు పోయినందువల్ల అంతరిక్షంలో పరిస్థితి ఏమై వుంటుందా అని పెద్ద పెద్ద శాస్త్రజ్ఞులు తలలు పట్టుకుని తీవ్రంగా ఆలోచించేస్తున్నారు.

************************

అంతరిక్షనౌక ఘోర-8 చుట్టూ రౌండ్లు కొట్టుకుంటూ ఉదయాన్నే ఒకచోట ఢామ్మని పెద్ద శబ్దంతో పడింది. ఆ నౌకలోంచి ఇద్దరు బైటికి చూసారు.

' ఒరే బోసూ! తెల్లవారిందిరా. తొందరగా లే.'

' ఏమిటీ, అప్పుడే తెల్లారిందా చక్రీ? ఇప్పుడు మనం ఏ లోకంలో వున్నాం? చంద్రమండలం లోనా, ఇంద్రలోకం లోనా? ఆ వెళ్ళే వాళ్లందరూ రంభ, ఊర్వశి, మేనకలా? అచ్చం మన భూలోకవాసుల్లాగే వున్నారే?' అన్నాడు చక్రధర్.

' అబ్బ, ఇక్కడ కూడా ఎంత జనమో! ఇక్కడా మనూళ్ళో లాగే పచ్చటి వరిచేలు తివాచీ పరిచినట్లు లేదూ? బహుశ ఇది చంద్రమండలం అయి వుండవచ్చు. చంద్రమండలంలో మన భూలోక వాసులు స్థలాలు కొని ఇళ్ళు నిర్మిస్తున్నారుగా? అంటే మెల్ల మెల్లగా ఇక్కడ కూడా డెవలప్ అవుతోందన్న మాట! ఐతే మనం కూడా వెళ్తూ స్థలాలు కొనుక్కునే వెళదాం. తరవాత ఇక్కడా రేట్లు పెరిగిపోతాయి. ఇల్లు ఎప్పుడో తరవాత కట్టుకోవచ్చు.' అన్నాడు ఫెర్నాండెజ్.

అంతరిక్ష క్షిపణి శబ్దం విని కంగారుగా అందరూ అక్కడికి చేరుకున్నారు.

' ఏం బాబూ, ఏమన్నా దెబ్బలు తగిల్నయ్యా?'

' నో....నో.... మాకు దెబ్బలేంటీ, మేం అంతరిక్షంలో వుంటేనూ? ఇంతకీ మీరెవరూ?' చేతికి దెబ్బ తగిలినా చెయ్యి వెనక్కి దాచుకుంటూ అన్నాడు చక్రధర్.

' మేం ఈ పొలాల్లో పన్లు చేసుకునేటోళ్ళం బాబూ! కూలి, నాలి చేసుకుని బతుకుతుండాం. ఇంతకీ ఇదేటి బాబూ, ఇందులో వచ్చారు? ఎలికాప్టరా? అందుకే కూలిపోయింటాది. రైళ్ళు, బస్సులు వస్తాయిగా? సుబ్బరంగా అందట్లో రావచ్చుగా బాబూ? ఒకవేళ రైళ్ళు, బస్సులు గుద్దుకుని ఏక్సిడెంట్లు అవుతుండయ్యని ఇందులో వచ్చినారా?' అంటోంది ఒక మామ్మ సానుభూతిగా.

' ఏమిటి మీరంటున్నది? అంతరిక్షంలో కూడా బస్సులు, రైళ్ళు తిరుగుతున్నాయా? అప్పుడే అవెవరు కనిపెట్టారు? ఏ దేశం వారు వేసారు?' అడిగాడు బోసు.

' అంతరిచ్చమేటి బాబూ? ఈ ఊరి పేరు ఈరాసరం. మేం కూలిపన్లు చేసుకోడానికెడుతూ పొలంలో ఏదో పెద్ద చప్పుడినిపిచ్చి, ఏదో పడిందని చూసి బయంతో ఇటొచ్చినాం.' అన్నారక్కడి కూలిజనం.

' ఏమిటీ, ఇది వీరవాసరమా? ఐతే మీరు ఇంద్రులవారి దగ్గర వుండే రంభ, ఊర్వశి, మేనకలు కారా?'

' ఆ...అవును. మీరన్నది కరకట్టే. మా నాన్న పేరు ఇందరబాబు. నా పేరు రంభే బాబూ. సినేమా యాకటేరు రంబలాగ వుంటానని ఊళ్ళో అందరూ నన్ను రంబా, రంబా అని పిలుత్తా వుంటే, సుక్కమ్మ పేరు మార్చి, మా అమ్మ నాకు ఆ హీరోయిను పేరు పెట్టినాది. మా అక్క పేరు మేనక్క. అది ఇంటికాడుండాది. ఊరోసికి ఇయాల జొరమొచ్చినాది. అందికే పని కాడికి రానేదు. ఐతే మా పేర్లన్నీ సెబుతుండారు, మేం మీకు ఎట్టా తెలుసు బాబూ?'

' బోసూ! ఏమిటిదందా? ఐతే మన ఘోర-8 ఫెయిలయిందా? ఇది నిజంగా వీరవాసరమా? అంతరిక్షమైతే భూమ్యాకర్షణ శక్తి లేక మనం గాల్లో తేలుతూ వుండాలిగా? ఇలా కింద పడున్నామేమిటి?' అడిగాడు ఫెర్నాండెజ్.

' లెగండి బాబూ! సానా గోర పెమాదం నుండి బైట పడ్డారు. బతికుంటే బలుసాకు తినచ్చు. ఇట్టాటి సేతకాని పన్లు సెయ్య బోకండి. అంత పెద్ద మిసన్లో పొరబాట్న ఒక మీట నొక్కబోయి ఇంకో మీట నొక్కినా, తెలీక అదమరసి ఏ మీట నొక్కక పోయినా గోరం జరిగిపోతది. ఇంతకీ తమరిదే వూరు బాబూ, సెందరమండలమా?'

' కాదు, ఢిల్లీ!'

' అమ్మో, డిల్లీయా? ఏమే మాలచ్చిమీ, ఈరమ్మా, మావుళ్ళమ్మా, రత్తమ్మా! రండే. మనూరికి డిల్లీబాబులొచ్చినారు! డిల్లీ అంటే ఏటనుకుంటున్నారు? ఈ దేశాన్ని పాలించే పెదానమంత్రి గారు వుండే పెద్ద ఊరన్న మాట! ఇదుగో మాలచ్చిమీ! ఈల్లనింటికాడికి తీసికెల్లి ముందర కాసింత పెలారాలు పెట్టు. పాపం, ఎప్పుడనగా తిన్నారో ఏటో!' అన్నాడు ఒక ముసలయ్య.

' బాబూ! తవరు డిల్లీ ఎల్లినాక పెదానమంతిరిగారితో సెప్పండి. ఈ ఏడు పంటలస్సలు బాగా పండనేదు. చేతికొచ్చిన కాస్త పంటా వర్షాలకి కొట్టుకు పోనాది. మల్లా అప్పుచేసి పత్తి పంటేసినాం. అదీ పండక బాగా నష్టపోయినాం. చేసినప్పు తీరనేదు. ఆ బాద బరించనేక మా తమ్ముడు పురుగుమందు తాగి సచ్చిపోనాడు. ఏటో పిచ్చి గాని, సెందరమండలాలు, సూరయ్య మండలాలు, అయ్యేటో ఉల్కలు, ఇంకా ఏటో పెయోగాలు సేత్తే మా కడుపులు నిండతయ్యా బాబూ? మా బతుకులు బాగు పడతయ్యా?' అంటూ ఒక ముసలమ్మ తన ఆవేదన వెళ్ళగక్కింది.

' పేదోల్లకి ఇల్లు కట్టిత్తామంటరు. పదేళ్ళలో పేదరికాన్ని రూపు మాపుతామని మా అమ్మమ్మ కాడ్నించి అంటా వుండారు. కాని అప్పట్నించి మేమిట్టాగే వుండాం. ఇప్పుడు కొత్త పెదానమంతిరి గారు వచ్చారంటగా? మంతురులందరూ అదేదో సొచ్చ బారత్తు సేత్తారంట కదా? ఆ పనేదో ఇక్కడే సెయ్యమనండి బాబూ! రోడ్డు మీద ఎక్కడ సెత్త అక్కడే వుంటోంది. రోడ్డూడ్చే మునిసిపాలిటీ వోల్లు రాడమే మానేసారు. దసరా పండక్కి వచ్చి, కాస్త ఊడిసినట్టు నాటకమాడి, దసరా మామూల్లడుక్కు పోతారు. సొచ్చ బారత్ లో అందరూ ఒకే సోట ఊడవమాకండని సెప్పండి. రోడ్డు మీద గతుకులుండయ్యి. రోడ్లేయించమని సెప్పండి. దరలు బాగా పెంచేసినారయ్యా. కొంచెం తగ్గించమని సెప్పండయ్యా. ఇంకా ఏటే రంబా, మంతురులొస్తే నువ్వేదో సెప్పాల, సెప్పాల, నిలేసి అడిగేయాల, కడిగేయాల అని అంటా వుంటావు గదటే? సెప్పు. అట్టా బెదిరిపోతావేమే?'

' ఆడోల్లకి బొత్తిగా రచ్చన నేకోకుండగా వుంది. బయట తిరగాలంటే బయపడతా వున్నారయ్యా. అల్లప్పుడెప్పుడో సోనియమ్మ వున్నప్పుడు, డిల్లీలో ఒక అమ్మాయి మీద అగాయిత్తెం సేసినారు కదయ్యా? హోలు దేశమంతా ఆ దుర్మార్గులని కటినంగా సిచ్చించాలని గొడవలు సేసినా, ఎంటనే సోనియమ్మ ఏటీ సెయ్యనేక పోయింది. ఆమెని అందుకే ఓడించేసారు అందరూ. కొత్త పెబుత్వం వోల్లొచ్చినా ఇంకా రేపులూ, మాపులూ జరుగుతానే వుండయ్యి. కటినంగా సిచ్చించక పోడంతో ఇంకా ఇంకా సానామంది దొమ్మరి సచ్చినోల్లు నేర్చుకుంటున్నారు. పోలీసోల్లంటే బొత్తిగా బయమే నేదు. మంత్రులు అది సేత్తాం, ఇది సేత్తాం అంటరు. కాని ఏటీ సెయ్యరయ్యా. ఆడోల్లనేడిపిత్తే కబడ్దార్ అన్నాడో ముఖ్యమంత్రి గారు. కాని, ఇంకా ఇంకా ఆడోల్లమీద అగాయిత్తేలు జరుగుతానే వుండయ్యి. మా ఇల్లల్లో బడికి పోవాలంటే బయంగా వుందయ్యా. ఇలా సెప్పాలంటే సాలా వున్నాయి సెప్పడానికి. సిన్న పిల్లల్ని ఇంగలీసు బాగా వత్తాదని, బోలెడు డబ్బులు పోసి ఎక్కడో పెద్ద కాన్మెంటులో చేరిపిస్తే, పాపం ఇస్కూలు బస్సు రైలు పట్టాల దగ్గర ఏక్సిడెంటయి సానామంది పిల్లలు సచ్చిపోనారయ్యా. ఆల్లందరూ నాతో ఆడుకునే వోళ్ళు.'

ఇంతలో వాళ్ళు ముగ్గురూ టిఫిన్లు చేస్తుండగా, భీమవరంలో చదువుతున్న వెంకటపతిరాజు వీళ్ళ హెల్మెట్లు, నల్ల కళ్ళద్దాలు చూసి గుర్తు పట్టాడు.

ఏరా ట్యూబ్ లైట్లూ! ఏవో అంతరిక్ష ప్రయోగాలు చేస్తామని చెప్పి, ఇక్కడ కబుర్లు వింటూ, కూచుని మింగుతున్నారా?'

' ఏమే రంభా! ఈల్లతో కూడా నీ సోది మొదలెట్టావా?'

' తాతా! అసలు మీకే లేక పస్తులుంటా వుంటే, ఈళ్ళతో ఊసులాడుతూ టిఫిన్లు మింగ బెడుతున్నావేంటి? ఈళ్ళెవరో తెలుసా?'

' ఎవరో అంటావేంట్రా? అంతరిచ్చంలో పెయోగాలు సేసే గొప్పోల్లు, డిల్లీబాబులు!'

' చాల్చాల్లే, ఊరుకో తాతా! ఈళ్ళు మనూరి చివర మునసబుగారి పాడుబడ్డ బంగళా వుంది కదా? అందులో కూచుని ఏటో ప్రయోగాలు చేస్తామని అందరి దదగ్గరా చందాలు వసూలు చేసారు. ఆళ్ళే ఈళ్ళు! బోసు, చక్రధర్, ఫెర్నాండెజ్. ఏరా బోసుగా! నా దగ్గిర ఐదు వందలు గుంజావు. నా బాబు లెక్కడుగుతున్నాడు. నా డబ్బు నాకియ్యరా. లేకపోతే పోలీసోల్లకి చెబుతా.'

*********************

ఇంతలో హాల్లో ట్యూబ్ లైటు వెలిగింది. సుజాత పగలబడి నవ్వుతోంది.

' సుజా! అర్ధరాత్రి అంతరిక్ష ప్రయోగం చూస్తూ మధ్యలో నిద్ర పోయావేమిటి? పూర్తిగా చూడలేదేం? అన్నట్లు హాల్లో ట్యూబ్ లైటు వెలిగింది, గమనించావా? ఎలక్ట్రీషియన్ వచ్చాడు. అతను చోక్ సరిచేస్తే వెలిగింది. ఈ మాత్రానికి వందరూపాయలు తీసుకున్నాడు. ఏ స్విచ్ కి ట్యూబ్ లైటు వెలుగుతోందో మళ్ళీ ట్రైప్ చేసి కనుక్కో. ఏమిటీ, అంతలా నవ్వుతున్నావు?'

' ట్యూబ్ లైట్ వెలిగేలోగా నాకు ఒక కథకి ఆలోచన వచ్చింది. ఇదివరకు మా ఊళ్ళో ముగ్గురు బడుద్ధాయిలుండే వారు. వాళ్ళని మంచి మార్గంలో పెడదామని మా నాన్నగారు వాళ్ళకి చదువు చెబుతుండే వారు. వాళ్ళు గొప్పవాళ్ళయినట్లు ఊహల్లో తేలుతుండే వాళ్ళు. అందుకే వినే వాళ్ళుంటే, అవతల వాళ్ళు నమ్మేసేటంతగా వాళ్ళ మాటలు కోటలు దాటతాయి. వాళ్ళు ముగ్గుర్నీ అందరూ ట్యూబ్ లైట్స్ అని పిలిచేవాళ్ళు.

ఒకసారి వాళ్ళని నేను అడిగాను పెద్దయ్యాక మీరేం చేస్తారని. వాళ్ళు పెద్ద సైంటిస్టులమై చంద్రమండలం లోకి వెళతామన్నారు.

ఇప్పుడు రాకెట్ ప్రయోగానికి వాళ్ళు చంద్రమండలం లోకి వెళ్తున్నట్టుగా ఊహించుకున్నాను. అందుకే నవ్వొచ్చింది. ఈలోగా ట్యూబ్ లైట్ వెలిగింది.'

మర్నాడు శ్రీహరికోట నించి ఉపగ్రహం ప్రయోగించబడి, విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించింది.

*************************************

✠ ✠ ✠

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారథి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘



తెలుగు అసోసియేషన్ సిడ్నీ
(TELUGU ASSOCIATION INC., SYDNEY)
www.sydneytelugu.org
www.facebook.com/sydneytelugu
PRESENTS
ఉగాది సంబరాలు 2018
7Th APRIL, 2.00 P.M TO 10.30 P.M
Whitlam leisure centre, 90 Memorial Ave, Liverpool NSW 2170
Celebrating 25TH Anniversary
Telugu Association Sydney
Guests and Highlights
Speech by Nata Simha
Sri Nandamuri Balakrishna
Dance Performace by
Kum.Archana
Anchoring(MC) by
Smt.Jhansi
Songs by
Sri. Simha Bhagavatula
Kum. Satya Yamini
Kuchipudi Performance by
Smt.Sita Prasad & Team
Sangeetha Nava Avadhanam
Dr. Meegada Ramalinga Swamy Garu
and local talents.
Hon'ble MLA
SRI NANDAMURI BALAKRISHNA
Ticket Fares
VVIP – $200.00
VIP – $100.00
Adults – $20.00
Child –$10.00
Life Member - Free
(Includes dinner)
Celebrate this event with...YOUR FAMILY & FRIENDS
For sponsorships, stalls at the venue , contact EC members
Sreenivas Rao Kuchi: 0413362797 Gopal Gatiganti: 0433333585 Sreeni Pillamarri: 0452025666
Sateesh BV Raju: 0408469758 KK: 0433176082 Murthy: 0402 137 475 Ramesh Manne: 0401 507 409
CENTRAL EQUITY
MELBOURNE PROPERTY
Apex Dental Centre
Gentle, Caring, Quality Dentistry
Rainbow Dental Practice
@ sydney olympic park
Dr. Shalini Sunkara
Call: 02 8021 5285
INDAUS IMMIGRATION
Home to all your migration needs...
WESTMEAD DOCTORS
Venkat Kantipudi
Mortgage Broker & Tax Agent
Mobile: 0421374365
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
Belhaven Manor
82 Station Street, Wentworthville - 2145
Mirch Masala
INDIAN CUISINE
3/41 The Boulevarde, Strathfield NSW 2135
PARADISE
4 George Street, North Strathfield NSW
Swagath
46 Station Street, Wentworthville, NSW 2145
TaxNET
VINS Taxation Services
SoftLabs
Demands Delivered
Supported By
Designed by DSLRcrew - 0403226300

## పురందరదాసు ఆరాధన ఉత్సవాలు

శ్రీ గిరిధర్ తిరుమల



ప్రతి ఏడాది లాగే, 2018 లో కూడా ఫిబ్రవరి నెల మూడవ ఆది వారం నాడు ( కర్ణాటక) సంగీత పితామహ శ్రీ పురందర దాసుల ఆరాధన సంగీత రసికులు జరుపుకున్నారు. 2018 లో అది 19వ ఆరాధన సంభ్రమాలు. 2000 లో మొట్టమొదటి ఆరాధన సిడ్నీ మహానగరం లో మొదలైంది.

18-2-18 ఒక 10 volunteers మన భారత సాంప్రదాయ ప్రకారం traditional dress తోటి 7:45 AM కు Ermington Community Hall కు వచ్చి, ఎవరెవరి పనులు (hall and stage decoration) with precision చేసి, sound system checking అంతా చేసి 9:15 AM కల్లా కార్యక్రమం మొదలుపెట్టారు. ఇది పిల్లలకు పెద్దలకు ఒక చాలా మంచి అనుభూతి - అంటే volunteers వచ్చి తమ తమ పనులను తూచా తప్పక చేశారు.

ప్రతి ఏడాది లాగానే, 2018 ఆరాధన కార్యక్రమ కొంగ్రొత్త theme was 'మాతృ వాత్సల్య '( 'మాతృ వాత్సల్యము' ). ఆరాధన కార్యక్రమాలు 4 గీతములతో మొదలైంది - "శ్రీ గణనాథా", "కేరేయ నీరను", "కుంద గౌర", "పదుమనాభా". ఈ 4 గీతాలు ప్రతి కర్ణాటక సంగీతం విద్యార్థి/విద్యార్థిని కి తప్పకుండ వారి గురువులు నేర్పుతారు - ప్రపంచం లో ఏ మూలన కర్ణాటక సంగీతం నేర్చుకున్నా కూడా. అందాజుగ 30 - 40 సంగీత ప్రియులు ఈ 4 గీతాలను ఒక group లో పాడడమేకాకుండా ఎందరో audience కూడా వారి వారి కూర్చున్న స్థలం నుండి ఈ 4 గీతాలను పాడి ఆనందానుభూతి అనుభవించారు.

అటు తరువాత నవరత్న మాలిక దేవరనామాలను - 9 దేవరనామాలు - వేణువు, మృదంగం, ఖంజీరా తోటి పెద్దలు, పిల్లలు ఘోష్టి గానం చేశారు. ఇందులో కనీసం 40 మందికి పైగా పాల్గొన్నారు. ఈ 9 దేవరనామాలు ఆరభి, శంకరాభరణం, కళ్యాణి, అఠాణా, సురుతీ, శ్రీ, కానడ, భైరవి మొదలైన రాగాలలో అది, ఖండ చాపు, మిష్రచాపు తాళాలతో ఏంతో మధురంగా అనుభవించుకొని పాడారు. ఇక్కడ ఒక చిన్న విషయము ఏమిటంటే, అందాజు ఒక 7 నెలలుగా ఈ 9 దేవరనామాలు నెలకు

ఒక సారి అందరు కలిసి సాధన చేశారు. ఇలా చెయ్యడం వల్లనే శృతి, tempo of rendition, awareness of interludes, ఆయా దేవరనామాలను ఆయా రాగం మరియు తాళం లో synchronised పాడటం వీలుపడింది. మరొక విషయం ఏమిటంటే introductory speech మొదలైన items ఏమీ లేవు.

అటు తరువాత అందాజు గ ఒక 8 gropus of kids వారి గురువుల ద్వారా నేర్చుకున్న దేవరనామాలను శ్రద్ధ తోటి పాడి శ్రీ పురందర దాసులా వారికి తమ respects convey చేసుకున్నారు. వారు గణపతి, కృష్ణ, రాముడు మొదలైన దేవుళ్ళ పై చక్కటి దేవరనామాలను ఎంచక్కగా నయన, శ్రవణా నంద కరంగా పాడి వారి వారి గురువర్యులకు కూడా మంచి పేరు సంపాదించారు.

అటు తరువాత Vishwa Hindu Parishat వారి representative వారి కార్యక్రమాలు, అందువలన మన పిల్లలకు పెద్దలకు కలిగే అనుభూతులను గురించి చాలా బాగా మాట్లాడారు. అటు తరువాత seniors main theme ('మాతృ వాత్సల్యము') ఒక సంగీత రూపాకం లో మనకు పాడి వినిపించారు. పరమాత్ముని కి మేలుకొలుపు దేవరనామము ద్వారా మొదలై, ఆరతి, మానసిక ఆరాధనా, ధూప దీప నైవేద్యం, తాంబూల వినియోగం, పవ్వళించడం మొదలైన విషయాల వున్న దేవరామాలను ఏంటో మధురంగా పాడారు.

ఇది ఇలా ఉండగా అప్పుడప్పుడు శ్రీ అన్నమాచార్య జయంతి గురించి, త్యాగరాజ ఆరాధనా గురించి, Youth Sangeetha marg గురించి ఆయా group representatives ముందు రానున్న కార్యక్రమాలను గురించి ముఖ్యమైన విషయాలను మనందరికీ తెలియజేసారు.

శ్రీ పురందర దాసుల వారు అందాజుగ 450,000 రచనలు రచించారు. అందులో ఎన్నో దేవరణామాలు, ఎన్నెన్నో సులాదులు, మరిఎన్నెన్నో ఉగాభోగాలు ఉన్నప్పటికీ ఈ రోజులలో మనకు కేవలం 300 కు తక్కువ రచనలు వినగలుగుతున్నాము. ఇలాంటి ఆరాధన మహోత్సవాలు ప్రపంచం నలుమూలల కాకుండా కొత్త కొత్త రచనలు, ఉగాభోగాలను సంగీత విద్యార్థులు నేర్చుకొని మనకందరికి అందించుతూ వున్నారు.
ప్రతి ఏడాది మన సిడ్నీ నగరంలో జరిగే దాసులవారి ఆరాధన మహోత్సవాలకు ఒక specific theme అంటూ ఉంటుంది. ఆ specific theme, ప్రతి ఏడాది వేర్వేరుగా ఉండడం మన పురజనుల సలహాలే ముఖ్య కారణం. పొతే, అసలు challenge ఏమిటంటే,ఆ theme కు తగ్గట్టు శ్రీ దాసులా వారి రచనలను పురందర దాసుల committee, various పుస్తకాల ద్వారా , సంగీత విద్వాంసుల ద్వారా, ఒక్కొక్క సారి Internet నుండి వెతికి relevant దేవరనామాలను పాడు వారికి అందించి ఆరాధన లో పాడేందుకు ఏర్పాట్లు చేయడము వగైరాలు ప్రతి ఏడాది జరుగుతూనే ఉంటుంది ఈ క్రింద youtube links ద్వారా మీకు 2013 ఆరాధన sample తెలుసుకోవచ్చు

https://www.youtube.com/watch?v=xRpZGf6c7H0

https://www.youtube.com/watch?v=_SFzkO040xs

ఈ ఆరాధన కార్యక్రమాలకు ఆహ్వానితులే.
ఆరాధన కార్యక్రమాల తరువాత కర్ణాటక రాజ్యపు పద్ధతిలో ప్రసాదాన్ని కార్యక్రమానికి వారందరికీ serve చేయడం జరుగుతుంది. అటు తరువాత జనాల బాతాఖానీ లతోటి ఆ ఏడాది ఆరాధన కార్యక్రమము ముగింపవుతుంది.

✠ ✠ ✠

## **ఎదురుచూపులు**..... విజయ గొల్లపూడి



ఆమె కళ్ళు నిరంతరం వర్షిస్తూనే ఉన్నాయి

గతమెందుకో వద్దన్నా కళ్ళముందు కదులుతూ ఉంటుంది

నిరంతరం ఎవరికోసమో ఎదురుచుస్తాయి ఆ కన్నులు

జీవితమనే ఈ చదరంగంలో నేను ఎత్తుకు పైఎత్తులువేయలేను

మనస్సుతో ఆలోచించడమే,సాటిమనిషిని నమ్మడమే నేను చేసిన తప్పా

తనవారే అనుకున్నవారంతా నువ్వెవరివో అన్నట్లు అవసరం తీరగానే కనుమరుగైనారు

మానవత్వమా నీ చిరునామా ఎక్కడా అని వెతుకుతూనే ఉంది

ఏదో అద్భుతం జరుగబోతోంది నా కష్టాలన్నీ కడతేరునులే అనుకుంది

ఇంతదూరం నడిచాను అదుగో అల్లంత దూరంలోనే నేను చేరుకునే గమ్యం కానవస్తోంది అని అనుకుంది

ఇంకేముంది తెలవారింది

బంధాలు అనుబంధాలు ఉన్నంతవరకే కదా అన్న నిజాన్ని తెలుసుకునేలోపు

ఇహాన్ని వీడి అహాన్ని వదిలి పరమాత్మలో ఐక్యమైంది!

✠ ✠ ✠




# పిల్లలు-టెక్నాలజీ - శ్రీమతి రాజ్యలక్ష్మి.బి




టెక్నాలజీ పెరిగింది .మరి దాని పరిణామాలు ?స్వేచ్ఛ, జన్మహక్కు ఎప్పుడు ?పెడదారి పట్టనంతకాలం.
పిల్లలకు తల్లితండ్రులు అన్ని వసతులు యేర్పరుస్తున్నారు.చాలా సంతోషం. కానీ పర్యవేక్షణ మర్చిపోతున్నారు .ఒకవిధం గా
యువతలో అభద్రతాభావం వారిని వక్రమార్గంలోకి తోస్తున్నది . రోజు పిల్లలదగ్గర కూచుని బళ్ళో విషయాలు అడిగి తెలుసుకోవాలి.
వాళ్ళు చెప్పేది వినాలి .కానీ నేటి తల్లితండ్రులకి ఆ ఓపికలేదు .బడి నించి రాగానే వెంటనే ట్యూషన్ కి పంపెయ్యాలి .అక్కడినించి రాగానే డిన్నర్.
అప్పుడు కాసేపు వాళ్ళని దగ్గరగా ప్రశ్నించితే సమస్యలు తలెత్తవుగా! స్వేచ్ఛా, హక్కు హద్దుగియ్యాలి.
పిల్లలతో పెద్దలు సాంకేతిక విషయాలలో అవగాహన కలిగివుండాలి. అతిస్వేచ్ఛ వినాశనానికి మార్గం యేర్పరుస్తుంది. పాఠశాలలు కూడా విద్యార్ధులపై నిఘా ఉంచాలి ,మనం మొక్క నాటుతాం. రోజు నీళ్లు పోస్తాం. దాని యెదుగుదల ఆకుపచ్చని ఆకులు చూసి ఆనందిస్తాం. అదేసమయంలో మొక్కకు మట్టి ఎరువు ఆలోచిస్తాం. పురుగు పడితే మందు వేస్తాం. మార్గాలు వెతుకుతాం. పిల్లలూ మొక్కల్లాంటి వారే. తప్పు వారిది కాదు. పెద్దల్లారా కళ్ళు తెరవండి !సంపాదన పిల్లలకోసమేగా. మరి ఆ పిల్లలే విషవలయంలో చిక్కుకుంటే మీ సంపాదన వాళ్ళను వైద్యుల చుట్టూ తిప్పటానికి సరిపోతుంది. ధనార్జనలో పిల్లల భవిష్యత్తుని తీర్చిదిద్దే బాధ్యత మర్చిపోవద్దు ప్లీజ్ !

✠ ✠ ✠







# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Standard Time (AEST)

## MARCH 2018

Sri Hevalambi Phalguna Su Chaturdasi to Vilambi Chaitra Su Poornima

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam
P – Purva U – Uttara R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **Festivals & Holidays**<br>1 – Holi<br>17 – Vilambi) Ugadi<br>25 – Srirama Navami<br>30 – Good Friday | **4**<br>Ba Vidiya 7:39<br>Uttara 2:20<br>Va 10:33 to 12: 6 | **11**<br>Ba Navami 14: 3<br>Moola 12: 1<br>Va 10:13 to 12: 1<br>Va 22:50 to 0:38 | **18** Chaitram<br>Ba Amavasya 0: 8<br>Su Padyami 23:59<br>P.Bhadra 1:17<br>Va 11: 3 to 12:41 | **25**<br>Su Astami 13:30<br>Arudra 19:52<br>Va 5: 9 to 6:40 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **Sydney**<br>Sun Rise Set<br>1 6:43 19:30<br>8 6:49 19:21<br>15 6:55 19:12<br>22 7:00 19:03<br>29 7:05 18:53 | **5**<br>Ba Thadiya 6:34<br>Hasta 1:46<br>Va 9:46 to 11:22 | **12**<br>Ba Dasami 16:35<br>P.Ashadha 15: 3<br>Varjyam Nil | **19**<br>Su Vidiya 23:16<br>U.Bhadra 1:42<br>Va 13:39 to 15:15 | **26**<br>Su Navami 11:27<br>Punarvasu 18:32<br>Va 7:12 to 8:42 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **Melbourne**<br>Sun Rise Set<br>1 7:05 19:58<br>8 7:12 19:48<br>15 7:19 19:38<br>22 7:25 19:27<br>29 7:32 19:17 | **6**<br>Ba Chavithi 6: 1<br>Chitra 1:46<br>Va 7:33 to 9:12 | **13**<br>Ba Ekadasi 19: 6<br>U.Ashadha 17:58<br>Va 0: 1 to 1:49<br>Va 22:24 to 0:11 | **20**<br>Su Thadiya 22:12<br>Revathi 1:37<br>Va 21:19 to 22:54 | **27**<br>Su Dasami 9:14<br>Pushyami 17: 2<br>Va 2: 2 to 3:32 |
| **WED**<br>R - 12:00 to 13:30 | | **7**<br>Ba Panchami 6:18<br>Swathi 2:31<br>Va 8:30 to 10:12 | **14**<br>Ba Dwadasi 21: 8<br>Sravanam 20:38<br>Varjyam Nil | **21**<br>Su Chavithi 20:49<br>Aswini 1:16<br>Va 10:34 to 12: 7 | **28**<br>Su Ekadasi 6:58<br>Aslesha 15:33<br>Va 5: 3 to 6:33 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **1**<br>Su Chaturdasi 14:18<br>Aslesha 7:11<br>Va 18:15 to 19:43 | **8**<br>Ba Shasti 7:25<br>Visakha 4: 8<br>Va 8:29 to 10:14 | **15**<br>Ba Triodasi 22:43<br>Dhanista 22:43<br>Va 0:59 to 2:43 | **22**<br>Su Panchami 19:13<br>Bharani 0:31<br>Kruthika 23:31<br>Va 12: 1 to 13:33 | **29**<br>Su Dwadasi 4:54<br>Makha 14:13<br>Va 2:53 to 4:24<br>Va 21:48 to 23:19 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **●2**<br>Su Poornima 11:45<br>Makha 5:18<br>Va 12:44 to 14:13 | **9**<br>Ba Sapthami 9: 8<br>Anuradha 6:16<br>Va 12:29 to 14:16 | **16**<br>Ba Chaturdasi 23:45<br>Satabhisham Full<br>Va 6:22 to 8: 5 | **23**<br>Su Shasti 17:28<br>Rohini 22:30<br>Va 14:50 to 16:22 | **30**<br>Su Triodasi 2:47<br>Pubba 12:57<br>Va 19:51 to 21:23 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **3**<br>Ba Padyami 9:25<br>Pubba 3:35<br>Va 10:25 to 11:56 | **10**<br>Ba Astami 11:27<br>Jyesta 8:55<br>Varjyam Nil | **●17**<br>Ba Amavasya Full<br>Satabhisham 0:14<br>Va 6:55 to 8:35 | **24**<br>Su Sapthami 15:36<br>Mrugasira 21:14<br>Va 3:48 to 5:19 | **●31**<br>Su Chaturdasi 1: 0<br>Su Poornima 23:32<br>Uttara 11:57<br>Va 20:11 to 21:45 |

**namassivabhyam navayavvanabhyaam parasparaslista vapurdharabhyam ||**
**nagendra kanya vrushakethanabhyam namonamassanka parvateebhyam ||**


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS



Shop 6, Coles Complex
29-33 Darcy Road
WESTMEAD

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

**GENERAL PRACTICE**

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

**ALLIED HEALTH**

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

**SPECIALISTS**

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

**ONSITE PATHOLOGY**


MELBOURNE
PROPERTY EXPO & INFO SESSIONS IN SYDNEY
THURS 15TH - SUN 18TH MARCH
RYDGES WORLD SQUARE HOTEL, 389 PITT STREET
BUY DIRECT from AUSTRALIAN OWNED DEVELOPER
"HOW TO BUY, LEASE AND MANAGE A MELBOURNE PROPERTY WHILE LIVING IN NSW"
DISCOVER...
What is driving Melbourne's population growth and the impact on housing.
Why buy in Melbourne vs other Australian cities
How to buy with just 10% initial deposit and fixed price contract.
PLUS
Property management services available
Deal direct with the developer
Melbourne solicitor and major bank in attendance
MELBOURNE WORLD'S MOST LIVEABLE CITY
7 YEARS RUNNING!
2011-2017
BRAND NEW MELBOURNE APARTMENTS FOR SALE
OFF-THE-PLAN & COMPLETED from $449,000*
PRIME CITY & SOUTHBANK LOCATIONS
PLUS: MELBOURNE HOUSE & LAND FROM $435,000*
FREE! 45 MINUTE PRESENTATION • UP TO 3 SESSIONS DAILY • LIMITED SEATS
BOOK: 1800 445 520
Multilingual staff available, many Indian languages Spoken
melbournepropertyshow.com
CENTRAL EQUITY
30TH
AWARD-WINNING MELBOURNE DEVELOPER
OVER 70 PROJECTS DELIVERED AS PROMISED